మొదటి భారతదేశం - లెబనాస్ విదేశీ కార్యాలయ సంప్రదింపులు

భారతదేశం మరియు లెబనాన్ 09 నవంబర్, 2026 నాడు న్యూఢిల్లీలో 1వ రౌండ్ విదేశీ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఒసి) నిర్వహించాయి. భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి (సిపివి&ఒఐఎ) శ్రీమతి శ్రీప్రియ రంగనాథన్ నాయకత్వం వహించగా, లెబనీస్ ప్రతినిధి బృందానికి లెబనాన్ విదేశీ వ్యవహారాలు మరియు వలసదారుల మంత్రిత్వ శాఖ సెక్రటరీ-జనరల్ శ్రీ అబ్దెల్ సత్తార్ ఇస్సా నాయకత్వం వహించారు.

2. ఈ చర్చలు భారత్-లెబనాన్ ద్వైపాక్షిక సంబంధాల పూర్తి పరిధిని సమీక్షించాయి, అలాగే ఇరు దేశాల మధ్య సంస్థాగత యంత్రాంగాలను ఉత్తేజపరిచేందుకు నూతన నిబద్ధతను వ్యక్తం చేశాయి. ఇరుపక్షాలు పరస్పర ఆసక్తి ఉన్న ముఖ్యమైన ప్రాంతీయ సమస్యలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

3. రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక రంగాలలో ఇరు దేశాలు మంచి మరియు స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను పంచుకుంటాయి. ఈ రోజు జరిగిన చర్చలు భారతదేశం-లెబనాన్ ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయి.

4. ఇరుపక్షాలు పరస్పరం అనుకూలమైన తేదీన లెబనాన్‌లో తదుపరి రౌండ్ ఎఫ్ఒసిని నిర్వహించడానికి అంగీకరించాయి.

న్యూఢిల్లీ

09 నవంబర్, 2026